Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 4-3-1977

Phones Office 990
Res: 606
గ్రాస్త్ర చిత్రములు కోరుకొనువారికి
మఫత్‌లాల్
గ్రూప్ మిల్స్ షోరూం
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి
అనుమతి పొందిన
తొండెపు బ్రదర్స్

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 9

ప్రసిద్ధిపొందిన
భారత్
టెలివిస్టా టెలివిజన్లను
అమర్చుకొనుటకు
మాతో సంప్రదించండి.
ఫోన్ : 935
ఏ. బి. టెలివిజన్
జిల్లాకోర్టు ఎదురుగా
నెల్లూరు.

# ఎలక్షన్ ప్రచారంలో పట్టీపట్టనికాంగ్రెస్‌వాదులు!



భారమంతా మిదే!

ఎన్నికల తేదీ దగ్గర పడుతున్నకొద్దీ కాంగ్రెసునుండి నిష్క్రమిస్తున్న "గయారాం"ల సంఖ్య పెరుగుతున్నది. గత సోమవారం నాడు నలుగురు మాజీమంత్రులు జగ్జీవన్ కాంగ్రెసు ప్రవేశం చేసినట్లు ప్రకటన వేయబడింది. వీరితోపాటు, మాజీ పంచాయతీ రాజ్‌లు - పంచాయత్తు, సమితి, పంచాయతీ అధ్యక్షులు - పెద్దసంఖ్యలో పార్టీనుండి నిష్క్రమించారు. అటువంటి వారిసంఖ్య మెదక్, కృష్ణా, కడప, కర్నూలు మొదలైన జిల్లాలలో ఎక్కువగా వుందని పత్రికా ప్రకటనలవల్ల తెలుస్తున్నది.

ఈలోగా కాంగ్రెస్‌లో సుమారు 20 మంది "ఆయారాం"లకు ప్రవేశమివ్వబడినని ముఖ్యమంత్రి శ్రీ వెంగళ్రావు పత్రికా ముఖంగా తెలియ చేయడమేగాక, వారిపేర్లు కూడా ప్రకటించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడినట్లయింది. ఈ 20 మంది శాసనసభ్యులు ఎప్పుడో మూడు నాలగేళ్ల కిందట కాంగ్రెస్‌లో చేర్చుకొనవలసిందిగా కోరుతూ, దరఖాస్తులు పెట్టుకొన్నమాట యథార్థమే. అయితే, యింత కాలం వారి దరఖాస్తులపై నిర్ణయం తీసుకొనకుండా, ఈ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి, దరఖాస్తుదారులతో మాట వరసకైనా చెప్పకుండా, వారినందరిని పార్టీలో చేరుస్తామని పత్రికలో ప్రకటించడం కొందరికి ఆశ్చర్యం కలిగించింది. కాగా వీరిలో కొందరు మాత్రం "ఈ పార్టీ సభ్యత్వం వద్దు మేము" అని ప్రకటించుకొనడం, మరికొందరు కిమ్మనకుండటం వల్ల, ముఖ్యమంత్రిగారి ప్రకటనలోని "ఇదేమి తమాషా" అని ఆశ్చర్యపడ్డారు.

అటుపోతే, ఇంతవరకు ఎన్నికల సంరంభం తెలంగాణా ప్రాంతంలో అంతగా కనిపించడంలేదు. ఎటొచ్చీ మొరార్జీదేశాయ్, జయప్రకాశ్ నారాయణగార్ల పర్యటన జనతా పార్టీ వారికి కొంతంత ఆశ కలిగించింది. దక్షిణాది నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కూడా విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తున్నారు. ప్రత్యేకంగా తెలంగాణాలో ముమ్మరంగా తిరుగుతున్నారు. ఇందువల్ల జనతా పార్టీకి లాభం చేకూరుతుందో, కీడు వాటిల్లుతుందో ఎన్నికల ఫలితాలనుబట్టి తెలుసుకోవల్సిందేగాని, ఈలోగా అంచనా వెయ్యడం కష్టం.

కాగా, కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి వెంగళరావుపైననే ఎక్కువ భారం పడింది. ఆయన అన్ని నియోజకవర్గాలు పర్యటించింది, జనతాపార్టీపైన వారినాయకుల పైననేగాక కమ్యూనిస్టు పార్టీపైన కూడా మాటలైన ఉపన్యాసాలు చేస్తున్నారు. మంత్రులలో కొద్దిమంది మాత్రమే పట్టుదలతో పనిచేస్తున్నారన్న భావం కాంగ్రెస్ కార్యకర్తలలో ఏర్పడింది. అటుపోతే, కొందరు కాంగ్రెస్ అభ్యర్థులు ఏమీ పట్టించుకోవడంలేదని కార్యకర్తలు ఆరో

—కొరవ 2 వ పేజీలో

శుభాకాంక్షలు శుభాకాంక్షలు శుభాకాంక్షలు

15 సంవత్సరాలనుండి మీ హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని దినదినప్రవర్ధమానమవుతున్న మీ

## హోటల్ బసేరా

(ఉత్తమతరగతి మాంసాహార భోజనశాల)

సుబేదారుపేట — నెల్లూరు.

## 6-3-1977 తేది 15-వ వార్షికోత్సవం

జరుపుకొంటున్న శుభసందర్భంలో మా భోక్తలకు, అభిమానులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

ప్రతిరోజూ చికెన్ బిరియానీ మా ప్రత్యేకత

దయచేయండి, ఆరోగ్యకరమైన మా వంటకాలను భోంచేయండి, ఆనందించండి.

తమ విధేయులు

యం. వి. రమణయ్య (ప్రొప్రయిటరు)

టెలిఫోన్సు: 629. రెసిడెన్సు: 1887.

# మెజారిటీ తగ్గవచ్చు- కానీ, అధికారం కాంగ్రెసుదే!

జనతా పార్టీ రుూరుమారుతం కీర్తి కాస్త తగ్గిందా? తగ్గినట్లే అనిపిస్తున్నది. పాదిలో నిజానికి అందుకు అయిపోయ్యాయి. నలదశలనుంచి జనతాపాయకులు గుంటూరు కొట్టారు; అది తగిలిందా లేదో, తగిలుంటే దాని ఫలితం ఏమిటో యిప్పుడు తెలియదు. ప్రధాని ఇందిరాగాంధీ కూడా ఏకాకిగానే ఈ తరపరంపరను తిప్పికొడుతున్నది. ఉభయవర్గాల వాద ప్రతివాదాలు నిరాహీనమైనపోయాయి. ప్రజలు నిర్ణయించుకోవలసిందే కాని, కొత్తగా విన వలసి దేమిలేదు.

* * *

ఎన్నికఫలితాలపట్ల జనవరిపూర్తి విశ్వాసంతోనే వున్నారు. ఇరవైరోజుల్లో ఢిల్లీ సింహాసనం మీద మేము కూర్చోబోతున్నాం అంటున్నారు శ్రీ నీలం సంజీవరెడ్డి. ఈసారి కేంద్రప్రభుత్వం మాదేనంటున్నారు శ్రీమొరార్జీదేశాయి. ఇందిరాగాంధీ పీఠం కదలబారింది, కూలిపోతున్నది అంటున్నారు శ్రీ జగజీవన్ రాం. కాంగ్రెసుకు యిప్పుడున్న మెజారిటీలో ఏమాత్రం తగ్గదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బారువా గట్టిగా చెప్తున్నాడు. ఇద్దరిదీ బలాయితే అనుకున్నా పొరపాటుగాదు.

కాంగ్రెస్ వ్యతిరేక జర్నలిస్టు శ్రీ కుల్దిప్‌నయర్ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) వ్రాస్తున్నాడు- 1975 జూన్ 26 తేది ప్రధాని ఎమర్జెన్సీ ప్రవేశపెట్టేముందు ఎన్నికలు ప్రకటించివుంటే ప్రతిపక్షాలకు 150 సీట్లు మాత్రమే వచ్చేవని, ఇప్పుడు కొంచెం హెచ్చుతక్కువగా 240 సీట్లు రాగలవని అంచనా వేస్తున్నారని అంటున్నాడు. కాంగ్రెసుకు పెద్దమెజారిటీ రాదని

## ఎలక్షన్ ముచ్చట్లు

ఇంటిలెన్సు రిపోర్టులే చెప్తున్నాయంటున్నాడు. ఢిల్లీలో వుండే జర్నలిస్టులంటి ఏ పూహాగానం చేయడానికైనా అవకాశమ్ము, ఆధారము వుంటుంది. నెల్లూర్లో కూర్చొని ఏమి వూహించగలం? వాతావరణాన్నిబట్టి ఒక్కమాట దృఢంగాచెప్పవచ్చు. కాంగ్రెస్ మెజారిటీ తగ్గుతుంది; ప్రతిపక్షాల బలం పెరుగుతుంది. జనబాహుళ్యపు అంతరంగిక అభిప్రాయంకూడా ప్రధానిగా ఇందిరాగాంధీయే రావాలి; కాని ఆమెకు ఎదురులేని బలం వుండకూడదనేది. చివరకు అదే జరుగుతుందేమో!

* * *

సంజీవరెడ్డిగారివలెనే జగజీవన్ రాం కూడా ఢిల్లీలేవు తమదేననేదృఢవిశ్వాసంతో వున్నట్లుంది. కాంగ్రెసుకు నాలుగోవంతు సీట్లు మాత్రమే వస్తాయంటున్నాడు ఆయన. ఆయన అంచనా అదీ; దానికి ఎవ్వరికీ అక్షేపణలేదు. కాని తన కాంగ్రెసే రేపు అసలు కాంగ్రెస్ కాబోతుందట! అంటే ఇందిరాగాంధీ కాంగ్రెస్ చితికిపోయి, ఆ స్థానాన్ని తన కాంగ్రెస్ ఆక్రమిస్తుందని ఆయన భావం. పెద్దవాడు; మనం మల్లనగా ఏమీ అనడానికిలేదుకాని, యింత వెర్రిమొర్రి ఆలోచనలు యింత పెద్దవారికి, అనుభవవరులకు రావడం విచిత్రంగానే వుంది.

మరచిపోయేంత పాతసంగతి కాదు- కాంగ్రెస్ విభజన. ఆనాడు కాంగ్రెస్ మహానాయకులనబడే వారంతా పాతకాంగ్రెసుకు వచ్చేశారు; హైకమాండని మనం పిల్చుకుంటుండినమహామహులంతా అటేచేరారు. కొత్తకాంగ్రెస్‌లో ఒక్క ఇందిరాగాంధీ మాత్రమే మిగిలింది. పాతకాంగ్రెస్‌లోకి పోయిన నాయకులతో పోలిస్తే ఆనాడు ఆమె రెండవవరుస నాయకురాలు. ఆనాడు పాతకాంగ్రెస్ నాయకులు అసలు కాంగ్రెస్ తమదేనన్నారు. కాని ఏమైంది? పార్టీసరేలేకుండాపోయింది; నాయకులూ నామరూపాలులేకుండా పోయారు. కంటికి కనపడుతున్న ఈ సత్యాన్ని జగజీవన్‌రాం చూడలేకపోతున్నాడంటే, ఆ మనకలు దేవల్లనోమరి! ఈనాడు కాంగ్రెస్ నుండి బయటపడిన ఏకైక పెద్దనాయకుడు జగజీవన్‌రాం. ఆనాడు అంతమంది హేమాహేమీలు ఏకమైతేనే కాంగ్రెస్ వారిది కాలేదు; ఈనాడు ఒక్కడికి స్వతమవుతుందనడం ప్రగల్భంకాక మరేమవుతుంది?

జగజీవన్‌రాంకూడా ఎన్నికలతర్వాత జనతా ఎక్కుతాడా? ఆయన ఉపన్యాసాలనుబట్టి ఆ సందేహం కలుగుతున్నది. ఆయన జనతాపార్టీని ఆ పార్టీ నాయకులకంటే ఎక్కువగా సమర్థిస్తున్నాడు; ఆ పార్టీ ప్రచారమే ఎక్కువగా చేస్తున్నాడు. ఆయన జనతాలో చేరడం కాకుండా, అందులోని కాంగ్రెస్ నాయకులు జగజీవన్‌రాం, ఆయనపార్టీలోని నాయకులు ఏకమై ప్రజాస్వామ్య కాంగ్రెస్ అనే బావుటాను ప్రత్యేకంగా ఎగురవేస్తారా? తనదే అసలు కాంగ్రెస్ కాబోతున్నదనే ఆయన మాటలోని అంతరార్థం యిదేనేమోనని ఎందుకు అనుకోకూడదు?

అటపోనీండి. జగజీవన్‌రాం పార్టీ ఒక పార్టీగా మనుతుందా? ఎన్నికల తర్వాత కూడా వుంటుందా? ఒక వ్యక్తితో ఏ పార్టీ కూడా నడవదు. అసంతృప్తితోనో, ఆవేశంలోనో పుట్టేపార్టీలు అల్పాయుష్షుగానే వుంటాయి. ఎక్కడికో పోనక్కరలేదు, మన స్వంత అనుభవమే చూడండి. ప్రకాశంగారి ప్రజాపార్టీ ఏది? రంగాగారి కె.ఎల్.పి. ఏమైంది? ఈ విధంగా ఎన్ని పార్టీలనైనా చెప్పవచ్చు. జగజీవన్‌రాం గారి పార్టీ భవిష్యత్తుకూడా యింతేనని ఈనాడే ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇటువంటి వ్యక్తిగత పార్టీలను నమ్ముకొని చిగురు తొడిగే ఒక్కతోట పట్టుకొని గోదావరి ఈదడానికి ప్రయత్నించడమే! ఈనాడు అందులో చూరుతున్నవారు ఆవేశంలో ఈ వాస్తవాన్ని గుర్తించలేకపోవచ్చు.

* * *

శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు జబ్బు చేసింది; హైదరాబాదు నుండి ఆయన

-కొరవ 7వ పేజీ

## మొదటిపేజీ కొరవ

విస్తున్నారు. అభ్యర్థులలో కొందరు ఎప్పుడో ఒకసారి ముఖం చూపించి పోతున్నారని, మరికొందరు ముఖంచాటుచేసుకొని తిరుగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాము ఎదక్కపోయినా అధిష్టానవర్గంవారే తమను అభ్యర్థులుగా నిర్ణయించారుకాబట్టి తమను గెలిపించే బాధ్యత నాయకులదేనన్నట్లో వీరో వారు ప్రవర్తిస్తున్నారట. అథవా ఎవరైనా కాంగ్రెసు అభ్యర్థులు ప్రజల ముందు నిలబడి, ఉపన్యసించవలసిన అవసరం కలిగితే వారి ఉపన్యాసాలు "చెట్టుపేరు చెప్పుకొని, కాయలమ్ముకొన్నట్లు" వున్నాయని వంకలుకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ, అందరి బండారం మార్చి 16న ప్రజలు బట్టబయలు చేయకపోదుగదా!

— మా హైదరాబాదు విలేఖరి

★


## నెల్లూరు, చిత్తూరుజిల్లా ప్రజానీకమునకు శుభవార్త

ఆటోమోబైల్స్ ప్రాడక్ట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బొంబాయివారి

లేంబ్రెట్టా 1.50 Li స్కూటర్ (MAC) 175S మరియు లేంబ్రెట్టా 3 వీలర్స్‌లకు

నెల్లూరు మరియు చిత్తూరుజిల్లాలకు

మమ్ములను డైరెక్టు డిస్ట్రిబ్యూటర్స్‌గా నియమించినారని సంతోషపూర్వకముగా మనవి చేయుచున్నాము.

క్రొత్త ఆర్డర్లు 4-3-77 నుండి మా ఆఫీసు పనిచేయు వేళలలో తీసుకొనబడును

సెక్యూరిటీ డిపాజిట్ 500 రూపాయలు మాకు చెల్లించి మీ ఆర్డర్లను రిజిష్టర్ చేయించుకొనవలెను.

## లేంబ్రెట్టా 3 వీలర్స్ రెడిస్టాకునుండి డెలివరి యివ్వబడును

"జెన్టర్రైన్" వివరములకు ఫోన్ నెం. 1049, 765

## బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్

15/529 ఆర్. ఆర్. స్ట్రీట్: నెల్లూరు-524001 (ఆం. ప్ర.)

## తెలుగు సినిమాల్లో సహజత్వం

# కథలో, కథనంలోలేని సహజత్వం ఔట్‌డోర్ చిత్రీకరణద్వారా సాధ్యమా?

పూర్తి ఔట్‌డోర్‌లో, మేకప్పులేకుండా చిత్రాలు తీయడం ఒక కొత్త ప్రయోగం, అద్భుతంగా, ఘనతగా భావిస్తున్నారు మన తెలుగు దర్శకులు. ఇక్కడిదాకా ఫ్యాషన్‌గాకూడా చెలామణీ అయిపోతూ... పూర్తి ఔట్‌డోర్లో నిర్మించబడిన తొలి తెలుగు చిత్రం 'సాక్షి' కావచ్చు. దానికి అంతకు మునుపు, ముఖ్యంగా మద్రాసు ఔట్‌డోర్లోనే పూర్తి చేసుకొన్న 'మూగమనసులు' వంటి చిత్రాలు లేకపోలేదు కానీ 'పూర్తి ఔట్‌డోర్' అన్నదాని ప్రచార సాధనమయింది 'సాక్షి' కానే.

ఔట్‌డోర్లో నిర్మించిన చిత్రాలు సహజంగా కనిపిస్తాయి: నిత్యం మనం చూస్తున్నా అంతగా పట్టించుకొనని సహజ సుందర దృశ్యాలను తెరమీద చూచి, వాటి అందచందాలకు ముగ్ధులమవుతుంటాము. అంతేకాక, కొన్ని సన్నివేశాలు సహజ దృశ్యాలలో చిత్రీకరిస్తే వాటికి బలం జవం చేకూర్తుంది కూడా?

ఐతే ఔట్‌డోర్లో నిర్మించిన చిత్రాలన్నీ సహజంగా వుండనక్కర్లేదు. ఔట్‌డోర్లో నిర్మించినచిత్రాలన్నీ సహజంగా ఉండవు. సహజత్వం వుండాల్సింది ప్రధానంగా కథలో; ఆ తర్వాత కథనంలో. మన దర్శకులు కథలోలేని సహజత్వాన్ని దృశ్యాలలో చూపి, కొరత తీర్చాలనుకొంటుంటారు.

ఇటీవల ఒక తెలుగు చిత్రానికి ఒక్క టెక్నికలర్ కొన్ని సన్నివేశాలలో కాపోలు - ఒక లంకను తీసుకొని, ఎక్కరూపాయలు వెచ్చించి దాన్నొక స్వప్నసీమగా రూపొందించి, అందులో నాగేశ్వరరావు ప్రేమ గీతం - చిత్రీకరించారని ఒకానొక సినిమా పత్రికలో వార్త. ఆ వార్తతోపాటు సదరు లంక, అందులో మధ్యనైన ఒక చిన్న బంగళా, దాని ముందు నిలబడివున్న నాగేశ్వరరావువున్న ఫోటోనుకూడా ఆ పత్రిక ప్రచురించింది. దాన్ని చూస్తే సహజ ప్రకృతి రమణీయత అనుకోలేము; ఏ స్టూడియోలోనో వేసిన అందమైన సెట్టం గనుకొంటాము.

కొందరిల్లా సహజ ప్రకృతిని తమ ఊహలోదానికి దగ్గరగా రూపొందించుకొంటుంటే, మరికొందరు సహజప్రకృతిలో కృత్రిమసన్నివేశాలను రూపొందిస్తున్నారు. ఆ విధంగా మొత్తంమీద ఔట్‌డోర్‌ను మన తెలుగు సినిమా చరిత్ర మ దుర్వినియోగం చేస్తున్నదనే అనాలి.

సినిమా ఔట్‌డోర్లో తీశారా ఇన్‌డోర్లో తీశారా; మేకప్‌తో తీశారా, మేకప్‌లేకుండా తీశారా?- అన్నది సాదా ప్రేక్షకులమైన మనబోంట్లకు అవసరం. ఎక్కడైనా తీయనీండి, ఎట్లాఅయినా తీయనీండి; మనకు కావల్సింది సహజమైన చిత్రం. మన నిత్య జీవితాలలో ఏనాడూ జరగని, ఈ సమాజంలో ఎప్పుడూ సంభవించని సంఘటనలతో; కథల్లో, సినిమాల్లోతప్ప మన ఊళ్ళో, మన వీధిలో ఎప్పుడూ మనకు కనబడని 'చిత్ర'మైన మనుషులతో; సినిమాల్లో, నవలల్లో తప్ప, మనయింట్లో, మన ఆఫీసులో మన రోడ్డుమీదా ఎప్పుడూ మనం చూడ్డానికి వీలుకాని 'విచిత్ర' లావతో సినిమాలు తీసి, వాటిని "పూర్తి ఔట్‌డోర్లో తీశాంగనుక గొప్పప్రయోగం చేశాం" అని దర్శకులు అంటే నమ్మడానికి మనం సిద్ధంగాలేము.

ఇటీవల 'సిరిసిరిమువ్వ' వచ్చింది- పూర్తి ఔట్‌డోరు చిత్రమే. కాని కథలో ఎంత అసహజత్వం, ఎంత అస్తవ్యస్తం వుందో చూడండి! సాంబయ్యకు హేమకు మధ్య అంత అనుబంధం ఏర్పడడానికి బలమైన పరిస్థితులను దర్శకుడు సృష్టించలేదు. హేమపెళ్ళిని ఆపడానికి సాంబయ్య పాటపాడడం, ఇంతలో పోలీసులు వచ్చి పెళ్ళికొడుకును అరెస్టుచేయడం - ఎంత నాటకీయంగా వుందో చూడండి. హేమ తండ్రి చనిపోయిన తర్వాత, ఆమెను సాంబయ్య పట్నానికి తీసుకెళ్తాడు దీన్నే మన సమాజంలో 'లేవదీసుపోవడ'మంటారు. కానీ ఈ చిత్రంలో అట్లా ఎవరూ అనరు. పైగా వాళ్ళు పట్నం ఎందుకెళ్ళారో మన కర్థంకాదు.

ఆ దేవాలయంలో కావుగమేమిటి? ఆ పెళ్ళికొడుకు అంతగా పగబట్టడమేమిటి? కడకొక పాముసాయంతో కథ సుఖాంతం కావడమేమిటి? సహజత్వానికి ఒక టన్నరామడ దూరంలోవున్న ఈ కథను ఔట్డోరులో తీసినంతమాత్రాన ఉత్తమచిత్రమవుతుందా?

కాబట్టి ఔట్డోర్, ఇన్‌డోర్ అన్నవి ఉపాంగాలు మాత్రమే. అసలు సరుకు మంచిదైతేనే వాటికి రాణింపు. ఆ వాస్తవాన్ని మన తెలుగు చిమత్‌రాయలు, ఆంధ్యానక్యతిక్ లేలు ఏనాటికైనా గుర్తిస్తే ధన్యులం.

### పుల్లయ్యగారి 'మార్పు' వేషం

విశ్వేశ్వరరావు 'ప్రయోగాత్మకచిత్రం' అనే లేబిల్‌తో నిర్మించబోతున్న 'మార్పు'లో దర్శకుడు పి. పుల్లయ్య ఒక నౌకరు వేషం వేస్తున్నాడట. అందుకోసం ఆయన ప్రత్యేకంగా మీసాలుకూడా పెంచాడట!

హైదరాబాదు జర్నలిస్టులను తన చిత్రంలో నటించ వలసిందిగా విశ్వేశ్వర రావు కోరాడట. ఎప్పుడూ ఆ సినిమా మొహాలనేకాకుండా, అప్పుడప్పుడూ మన సాదామనుషుల్ని తెరమీద చూడ్డం రిలీఫ్ గానే వుంటుంది. తీర్ 'భూమికోసం' లో నటులుకానివారు కొందరు కనబడ్డారు.

—కొరవ 10 వ పేజీలో




నెల్లూరులో 19వది నెప్తా నాటక పరిషత్తు బహుమతి ప్రదానసభలో సినీనటి కుమారి జయచిత్రకు సన్మానం- ఆమెకు ఎడమ- నెప్తా అధ్యక్షుడు టి. సుందర రామరెడ్డి; కుడి సభాధ్యక్షుడు కె. వి. సుబ్బారెడ్డి.




ఇద్దరు పిల్లలకు
సరిపోతుంది



నలుగురు
పిల్లలకు చాలక
పోతుంది
మెలకువగా ఉండండి
కుటుంబాన్ని
పరిమితం
చేసుకోండి

davp 76/228



మార్చి 5వ తేది

నెల్లూరుజిల్లాలో ఒకేసారి మూడుకేంద్రాలలో
విడుదలవుతున్న చిత్రము

నెల్లూరు–రాధ... గూడూరు–సుందరమహల్
సూళ్లూరుపేట–రాయల్ టాకీసు

ముత్యాలపల్లకి ఉత్సవానికి
ముందుగామా ఆహ్వానం...




Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore (A.P.)